క్లుప్తంగా

'డీసీసీబీలో అవకతవకలపై విచారణ చేపట్టాలి'

పరకాల : పరకాల డీసీసీ బ్యాంక్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఉన్నతాధికారులు విచారణ చేయాలని మాదారం సొసైటీ వైస్ చైర్మన్ చెలుమల్ల సురేందర్‌రెడ్డి, డైరెక్టర్ పొన్నం తిరుపతి శనివారం ఒక ప్రకటనలో కోరారు. బ్యాంక్ పరిధిలో రూ.14 కోట్ల అప్పుల్లో రైతులకు సంబంధించిన రూ.7 కోట్లు చూపిస్తుండగా మిగతా రూ.7 కోట్ల వివరాలను అధికారులు చూపించడం లేదని పేర్కొన్నారు. మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి, సీఈఓ షర్ఫొద్దీన్ కలిసి 2020 ఆర్థిక సంవత్సర ఫసల్ బీమాకు సంబంధించిన రూ.11 లక్షల పరిహారాన్ని సొంతానికి వాడుకున్నారని తెలిపారు.

పాసుపుస్తకాలు లేకుండా రుణాలివ్వనందుకు ఆరోపణలు

సొసైటీ వైస్ చైర్మన్ చెలుమల్ల సురేందర్‌రెడ్డి, డైరెక్టర్ పొన్నం తిరుపతి చేసిన ఆరోపణలపై చైర్మన్ లింగమూర్తిని వివరణ కోరగా ఆ ఇద్దరూ పట్టాదారు పాసుపుస్తకాలు లేకుండా రూ.10 లక్షల రుణాలివ్వనందుకు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తాను చైర్మన్ కాకముందే రూ.7 కోట్ల పాత అప్పులు ఉన్నాయని తెలిపారు.

వార్డ్ సభ్యురాలి మృతి


రమ (ఫైల్)

దామెర : మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో 8వ వార్డ్ సభ్యురాలు, మాజీ సర్పంచ్ రమేష్ సతీమణి హింగె రమ (38) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రమ వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. ఈ క్రమంలో శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమెను పరీక్షించిన వైద్యులు మల్టీ ఆర్గాన్ డ్యామేజ్ అయ్యిందని, పరిస్థితి విషమంగా ఉందని నిర్ధారించారు. కాగా వైద్యులు చికిత్స అందిస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున మృతి చెందింది. రమకు భర్త, ఇద్దరు కొడుకులున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు రమ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

చికిత్స పొందుతున్న వృద్ధుడు..


రాజేశ్వర్ (ఫైల్)

కమలాపూర్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన బాసిరి రాజేశ్వర్‌రావు (65) పరిస్థితి విషమించి శనివారం మృతి చెందినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఈనెల 22న రాజేశ్వర్‌రావు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆయన్ను తొలుత స్థానిక ప్రభుత్వాస్పత్రికి, అనంతరం అక్కడి నుంచి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా రాజేశ్వర్‌రావు మృతి చెందాడు. మృతుని కొడుకు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ



ఆత్మకూరు : మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన కలకోట్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ పార్టీ యూత్ విభాగం మండల నాయకుడు, సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కలకోట్ల రాజేష్–జ్యోతి దంపతులు శనివారం పరామర్శించారు. అనంతరం రూ.5 వేల సాయం అందజేశారు. పేదలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నర్సక్కపల్లెలో..

నడికూడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన గడ్డం శ్రీధర్ తల్లి రాజేశ్వరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శ్రీధర్‌తో కలిసి 2004లో పదో తరగతి చదువుకున్న మిత్రులు శనివారం పరామర్శించారు. తొలుత రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీధర్ మిత్రులు విజయ్, శ్రీనివాస్, అనిల్, రాజు, రాజేష్, విజేందర్, ప్రసన్న, కళింగరావు పాల్గొన్నారు.

పనుల్లో అలసత్వం వద్దు

నయీంనగర్: అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులను బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. కుడా కాన్ఫరెన్స్ హాల్‌లో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్‌తో కలిసి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.

మడికొండ: మడికొండ గ్రామానికి చెందిన నార్లగిరి రజిత అనారోగ్యంతో బాధపతున్నారు. కాగా, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును రజిత భర్త నార్లగిరి కుమారస్వామికి ఎమ్మెల్యే రమేష్ అందజేశారు.

అన్నదానం అభినందనీయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

కమలాపూర్ : గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పలు వినాయక మండపాల్లో శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వినాయక భక్త భజన మండలి ఆధ్వర్యంలో దాతలు కట్కూరి సంధ్య–చంద్రారెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కౌశిక్‌రెడ్డి ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించి మాట్లాడారు. అన్నదానం చేసిన సంధ్య చంద్రారెడ్డి దంపతులను అభినందించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

గుడెప్పాడ్‌లో..

ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద భక్తులకు అన్నదానం


ఆత్మకూరు : సీఐని సత్కరిస్తున్న కేశవమూర్తి

చేశారు. తొలుత సీఐ రవిరాజు, ఎస్సై రాజేష్‌రెడ్డి వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వారిని అర్చకుడు ఆరుట్ల కేశవమూర్తి శాలువాతో సత్కరించారు. సీఐ రవిరాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కీసరి రాజిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


కమలాపూర్ : భోజనం వడ్డిస్తున్న కౌశిక్‌రెడ్డి

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల్లో గణపతి మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు. భక్తులు గణపతికి పూజలు నిర్వహించారు.

వృద్ధులకు ఇళ్లలోనే వైద్యసేవలు

ఐనవోలు : రాష్ట్ర ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు ఇళ్ల వద్దే వైద్యసేవలు అందించనున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పున్నేలు గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వయో వృద్ధులు ఆస్పత్రులకు రావాల్సిన అవసరం లేకుండా సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతినెలా మొబైల్ మెడికేర్ యూనిట్ గ్రామానికి వచ్చి వైద్యసేవలు


వృద్ధులను పరీక్షిస్తున్న వైద్యులు

అందించి నెల రోజులకు సరిపడా మందులు అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, ప్రముఖ డాక్టర్లు మదన్ మోహన్‌రావు, జి.ఉమ, జి.శ్రీకాంత్, సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు కీలకం

ధర్మసాగర్ (వేలేరు) : పిల్లలు మెరుగైన ఫలితాలు సాధించి అభివృద్ధి చెందడంలో తల్లిదండ్రులు కీలకమని హెచ్‌ఎం జి.రాజన్న తెలిపారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంల ఆధ్వర్యంలో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీట్ (పీటీఎం) నిర్వహించారు. ఈ సందర్భంగా వేలేరులోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం రాజన్న మాట్లాడారు. పిల్లలకు తల్లిదండ్రులే మొదటి గురువులని చెప్పారు. ప్రతిరోజూ పాఠశాలకు పిల్లలను పంపించడంతో పాటు హోం వర్క్, ఇతరత్రాలను పరిశీలించాలని సూచించారు. చదువుల్లో పిల్లల అభివృద్ధిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొస్తే మెరుగైన ఫలితాలు సాధించడంతోపాటు పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయవచ్చని


సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం రాజన్న

చెప్పారు. పిల్లల అభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరించాలని ఆకాంక్షించారు. అనంతరం హెచ్‌ఎంను విద్యార్థుల తల్లిదండ్రులు గుండు సాంబరాజు తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



ఆత్మకూరు : మండలంలోని కటాక్షపూర్ గ్రామంలోని చెరువు వద్ద గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాటును పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ రవిరాజు, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిశోర్‌కుమార్ మాట్లాడారు. భక్తులకు, గజానన మండళ్ల నిర్వాహకులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసేలా భక్తులు సహకరించాలని కోరారు.

వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

దామెర : భూవివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ కోరారు. మండలంలోని ఊరుగొండలోని వివాదాస్పద భూమిని ఆయన శనివారం సందర్శించి పరిశీలించారు. సర్వే నంబర్ 103, 118ల్లోని భూమికి సంబంధించి చల్లా శ్రీనివాస్‌రెడ్డి, కొటం ఐలయ్య మధ్య నెలకొన్న వివాదమై ఇద్దరూ రెవెన్యూ, పోలీసు శాఖలకు ఫిర్యాదు చేయగా ఏసీపీ పరిశీలించారు. సర్వే చేసిన డీఐ పవన్, సర్వేయర్ కవితా రాణిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి భూమి ఆక్రమించాడని ఐలయ్య చేసిన ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించగా ఐలయ్య భూమిని శ్రీనివాస్‌రెడ్డి ఆక్రమించలేదని విచారణలో తేలిందని అధికారులు ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. భూవివాదం తగదని చెప్పారు. వివాదాలు చోటు చేసుకుంటే


అధికారులతో మాట్లాడుతున్న ఏసీపీ కిశోర్

చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూవివాదాలు సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏసీపీ వెంట పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై ముత్యం రాజేందర్, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, సునీల్‌రెడ్డి, ఒడుదోలు మల్లయ్య తదితరులున్నారు.

ఆత్మవిశ్వాసంతో చదివితే మెరుగైన ఫలితాలు

ఆత్మకూరు : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివితే మెరుగైన ఫలితాలు సాధించడం సులువని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పురాణం వెంకట్రాములు స్పష్టం చేశారు. మండలంలోని గుడెప్పాడ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే (ఎంజేపీ) పెద్దాపూర్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మోటివేషనల్ స్కిల్స్‌ను వివరించారు. క్రమశిక్షణతో ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. సబ్జెక్టులను అధ్యయనం చేయాలని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకూ ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఇష్టపడి చదివితే సత్ఫలితాలు రావడం కాయమన్నారు. పరీక్షల పట్ల ఆందోళన పడొద్దని, ఏవైనా విషయ పరమైన సమస్యలుంటే అధ్యాపకులను సంప్రదించాలని


మాట్లాడుతున్న డాక్టర్ వెంకట్రాములు

తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్టెల్లా షారోన్ రోజ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'పందుల వ్యాపారితో ప్రజలకు ఇబ్బందులు'

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన పందుల వ్యాపారి దుగ్యాల రమేష్ తీరుతో ప్రజలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని సర్పంచ్ పర్వతగిరి రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన రమేష్ అవలంభిస్తున్న తప్పుడు విధానాలపై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో సర్పంచ్ మాట్లాడారు. రమేష్ పందుల వ్యాపారం చేసుకునేందుకు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 97లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కొట్టం ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని చెప్పారు. జనావాసాలకు, పాఠశాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో పందుల కొట్టం ఏర్పాటు చేయడంతో దుర్వాసన వస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోగా తొలగించే ప్రయత్నంలో కొట్టం వద్దకు తాము వెళ్లగా తనను, పంచాయతీ సిబ్బందిని రమేష్, ఆయన భార్య సుజాత దుర్భాషలాడారని తెలిపారు. రమేష్ దంపతులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె


ఐనవోలు : మాట్లాడుతున్న చైర్మన్ రవీందర్‌రావు


ఎల్కతుర్తి : పూజ చేస్తున్న అంగన్‌వాడీలు

ఐనవోలు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు శనివారం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమ్మె వల్ల మహిళలు, పిల్లలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పలు అంశాలపై ప్రభుత్వం జీఓలు జారీ చేసిందన్నారు. అంగన్‌వాడీ హెల్పర్లు, వర్కర్లు సమ్మె విరమించి ప్రభుత్వానికి సహకరించాలని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కోరారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకుడు జోజిరెడ్డి ఉన్నారు.

ఆలయంలో పూజ చేసి నిరసన

ఎల్కతుర్తి : అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయంలో పూజ చేసి నిరసన తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నారు.

'క్రీస్తుజ్యోతి'లో పాల్సన్ రాజ్ కృషి భేష్

ధర్మసాగర్ : ఆసియాలోనే అతి పెద్ద చర్చిగా మండలంలోని కరుణాపురంలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని నిర్మించడంలో క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ సొసైటీ ఆఫ్ క్రైస్ట్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్ కృషి భేషుగ్గా ఉందని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూకే అన్నారు. లండన్‌లో ఇటీవల ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు–2023 అందుకున్న సందర్భంగా పాల్సన్ రాజ్‌ను కరుణాపురంలోని క్రీస్తుజ్యోతి చర్చిలో శనివారం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ జనరల్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ జయప్రకాష్ గోపు అధ్యక్షత వహించగా శంకర్ మాట్లాడారు. లండన్‌లోని


పాల్సన్‌రాజ్‌ను సన్మానిస్తున్న శంకర్, తదితరులు

బ్రిటీష్ పార్లమెంట్‌లో ఇటీవల అవార్డు అందుకోవడం భారతదేశానికే గర్వకారణమని చెప్పారు. చర్చిలో గొప్ప అనుభూతి, సంతోషం, సమాధానం లభిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నెహెమ్యా బిషప్, ఎల్వీ.రాజు, మంద కుమార్, ధర్మన్‌సింగ్, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

నేడు 'గృహలక్ష్మి' పత్రాల పంపిణీ

ఆత్మకూరు : నేడు (ఆదివారం) మండల కేంద్రంలో లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

డాక్టర్ సొందరయ్య సేవలు స్ఫూర్తిదాయకం


సొందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


ప్రకాశ్‌రెడ్డి చిత్రపటం వద్ద..

పరకాల : జాతీయవాద సిద్ధాంతం కోసం దశాబ్దాల పాటు పాటుపడిన మాజీ ఎంపీపీ, బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ వైద్యుడు సిరంగి సొందరయ్య సేవలు స్ఫూర్తిదాయకమని స్థానిక మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో డాక్టర్ సిరంగి సొందరయ్య 22వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. సొందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు మార్త భిక్షపతి, నాయకులు కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత 'కటంగూరు'కు నివాళి

పరకాల : సీపీఐ నేత కటంగూరు ప్రకాశ్‌రెడ్డికి 62వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని కార్ల్ మార్క్స్ కాలనీలో నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య, నాయకులు బాలాజీ వేణుగోపాల్, చంద్రమౌళి, శాంత కుమార్, ప్రకాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

శాయంపేట : మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఇంటి గోడ కూలి మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఐ మండల నాయకుడు క్రాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలున్నప్పటికీ ఒక్క 108 అంబులెన్స్ కూడా ప్రభుత్వం అందించకపోవడం వల్లే జోగమ్మ సకాలంలో వైద్యం అందక మృతి చెందిందని ఆందోళన వెలిబుచ్చారు. మండలానికి 108 అంబులెన్స్ అందించాలని ఎమ్మెల్యేను, అధికారులను పలుమార్లు కోరినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,


సమావేశంలో మాట్లాడుతున్న క్రాంతికుమార్

ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మండలానికి 108 అంబులెన్స్‌ను అందించాలని, గోడ కూలి మృతి చెందిన బాధిత కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు అరికిల్ల దేవయ్య, బీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మగ్గం సుమన్, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యాదర్శి నాగుల పవన్ కళ్యాణ్, నాయకులు రాజ్ కుమార్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం


ప్రజలతో మాట్లాడుతున్న రమేష్

దామెర : బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) పరకాల అభ్యర్థి పూరెళ్ల రమేష్ తెలిపారు. మండలంలోని ఊరుగొండ గ్రామంలో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో 11 కేవీ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే ధర్మారెడ్డికి మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూలమాల రాజు, పాదయాత్ర ఇన్‌చార్జ్ రత్నాకర్, నాయకులు మేకల యుగేందర్, కోడెపాక ప్రతాప్, రంజిత్, రాకేష్ తదితరులున్నారు.

యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

శాయంపేట : యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ తెలిపారు. మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులకు ఆ ట్రస్ట్ ద్వారా జారీ చేయించిన డ్రైవింగ్ లైసెన్స్‌లను శనివారం ఆయన అందించి మాట్లాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు డ్రైవింగ్‌లో నైపుణ్యం కల్పించేలా ఆర్నెళ్లపాటు ఉచితంగా శిక్షణ ఇప్పించినట్టు తెలిపారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయానికి దరఖాస్తు చేయించి లైసెన్స్‌లు జారీ చేయించినట్టు వివరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న శివ

యువత సన్మార్గంలో పయనించాలని, సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువతకు ట్రస్ట్ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో బడుగు అశోక్, దొమ్మాటి నరేష్, మామునూరు సాయి, ఆదిత్య పాల్గొన్నారు.

పొష్టికాహారంతోనే ఆరోగ్యం మెరుగు



శాయంపేట : పొష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యం మెరుగౌతుందని హెచ్‌ఎం అనిత తెలిపారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ ఆకుకూరలతో కూడిన పొష్టికాహా రం తీసుకోవాలని సూచించారు. తద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవాలని చెప్పారు. ఆహారంలో చిరుధాన్యాలు, బెల్లం, నువ్వులు, సజ్జలు, రాగులు, పాలు, కోడి గుడ్లు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ సులోచన మాట్లాడారు. పొష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం మమత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆశా వర్కర్ రాణి పాల్గొన్నారు.

పశువులను కాపాడుకోవాలి

సంగెం : పశు వైద్యుల సూచనలు, సలహాలతో రైతులు తమ పాడి పశువులను కాపాడుకోవాలని మండల పశు వైద్యాధికారి వల్లె రాజు అన్నారు. శనివారం మండలంలోని నార్లవాయిలో పాడిపశువులకు వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి రజిత, గోపాలమిత్ర సూపర్ వైజర్ ముజ్జిగ అనిల్, గోపాలమిత్రలు కమలాకర్, బాబు, వీరేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.